క్లుప్తంగా

'ఉపాధి'ని నిర్వీర్యం చేసే కుట్ర



సిరికొండ: కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి తగినన్ని నిధులు కేటాయించకుండా నిర్వీర్యం చేసే కుట్ర పన్నుతోందని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ అన్నారు. మండలంలోని రావుట్ల గ్రామంలో సోమవారం ఆయన ఉపాధి హామీ పనులను పరిశీలించి, కూలీల సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకోవడానికి ఉద్యమం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. నాయకులు రమేష్, బాబన్న, దామోదర్, కిషోర్, కిషన్, సాయిలు, అనీస్, కిషోర్, రాజేందర్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యం మేర మొక్కలను నాటాలి



నిజామాబాద్ రూరల్: లక్ష్యం మేర మొక్కలను నాటాలని ఇన్‌చార్జి ఎంపీడీవో మధురిమ పేర్కొన్నారు. మండలంలోని చక్రధర్‌నగర్ తండాలో సోమవారం ఆమె పల్లె ప్రకృతి వనాన్ని, వైకుంఠధామాలను, డంపింగ్‌యార్డులను పరిశీలించారు. అనంతరం మధురిమ మాట్లాడుతూ.. హరితహారం కార్యక్రమానికి గ్రామాల వారిగా పదివేల మొక్కలను లక్ష్యంగా పెట్టుకుని వన సేవకులు పనులు చేపట్టాలని అన్నారు. అదేవిధంగా గ్రామాల్లో పారిశుద్ధ్యంపై దృష్టిసారించాలన్నారు.

కోర్టు ఆవరణలో అన్నదానం




ఖలీల్‌వాడి: నగరంలోని జిల్లా కోర్టు ఆవరణలో సోమవారం మధ్యాహ్నం కక్షిదారుల ఆకలి తీర్చేందుకు అన్నదానం నిర్వహించారు. ఈసందర్భంగా కక్షిదారులకు జిల్లా జడ్జి సునీత కుంచాల భోజనం అందజేశారు. జడ్జి మాట్లాడుతూ.. ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కోర్టు లైసన్ ఆఫీసర్ ఎస్సై శ్యాం కుమార్ సౌజన్యంతో ఈ అన్నదానం ఏర్పాటు చేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్మోహన్ గౌడ్, జిల్లా న్యాయ సేవా సంస్థ పర్యవేక్షకులు పురుషోత్తంగౌడ్ పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం



ఖలీల్‌వాడి: నగరంలోని టీడీపీ కార్యాలయంలో సోమవారం పార్టీ శ్రేణులు రక్తదాన శిబిరం నిర్వహించారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ జయంతి సందర్భంగా టీడీపీ నిజామాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు దేగాం యాదగౌడ్ ఆధ్వర్యంలో, రెడ్‌క్రాస్ వారి సహకారంతో ఈ శిబిరం ఏర్పాటు చేయగా, పార్టీ శ్రేణులు, అభిమానులు రక్తదానం చేశారు. నాయకులు వినోద్ కుమార్, అంబిక సత్యనారాయణ, జ్యోతి నారాయణ, శ్రీనివాస్‌బాబు, దంతాల ఆనంద్, బొబ్బ నరసింహారావు, కొయిడి నర్సింలు, శంకర్ ముదిరాజ్, నవతే నర్సయ్య, లవంగ రాజు, జనార్దన్‌చారి, గోవర్ధన్‌గౌడ్, కోటేశ్వరరావు, రవికుమార్ పాటిల్, హరీష్ చౌదరి, ధనరాజ్, రాజేశ్వర్, సత్య నారాయణ, షాదుల్లా, రాములు, బాలాజీ గౌడ్, లక్ష్మి యాదవ్, స్వామి, జేమ్స్, విజయ లక్ష్మి పాల్గొన్నారు.

స్కానింగ్ సెంటర్‌ను మూసేయాలి



సుభాష్‌నగర్: స్కానింగ్, ఇతర పరీక్షల కోసం వచ్చిన మహిళల అసభ్య ఫొటోలు, వీడియోలు చిత్రీకరించి వారి ఆత్మాభిమానం దెబ్బతీసిన అయ్యప్ప స్కానింగ్ సెంటర్‌ను వెంటనే మూసేయాలని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం పార్టీ ఆధ్వర్యంలో వారు నగరంలో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతును కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రభాకర్ మాట్లాడుతూ.. స్కానింగ్, ఇతర పరీక్షల కోసం వచ్చిన మహిళల ఫొటోలు, వీడియోలు తీసి బ్లాక్‌మెయిల్ చేయడం, మానసికంగా వేధించడం సిగ్గుచేటన్నారు. ఉమ్మడి జిల్లాలో స్కానింగ్ సెంటర్ల పేరుతో ప్రజల్ని నిలువు దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. ఐఎంఏ కూడా అయ్యప్ప స్కానింగ్ సెంటర్‌కు వత్తాసు పలకడం సిగ్గుచేటన్నారు. నాయకులు రామకృష్ణ, దేవరాం, ఆర్ రమేష్, కిషన్, దామోదర్, ఏ కిషన్, అశోక్, అనిస్, తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌తో పొంచి ఉన్న ముప్పు!

- యథేచ్ఛగా వినియోగం
- తనిఖీలు చేపడుతున్నా ఫలితం శూన్యం
- ప్రజల్లో మార్పు రావాలంటున్న నిపుణులు



జిల్లా కేంద్రంలో దుకాణదారుడికి జరిమానా విధిస్తున్న ఎంహెచ్‌వో

నిజామాబాద్ నాగారం: ప్లాస్టిక్ వినియోగంతో ముప్పు పొంచి ఉంది. తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నప్పటికీ వినియోగదారులు పట్టించుకోవడం లేదు. 50 మైక్రాన్ల కంటే తక్కువ కెపాసిటీ ఉన్న ప్లాస్టిక్ కవర్లపై ప్రభుత్వం నిషేధం విధించింది. ప్లాస్టిక్ కవర్లను వాడితే క్యాన్సర్, ఇతర దీర్ఘకాలిక వ్యాధులు వచ్చే అవకాశం ఉందని వైద్యులు సూచిస్తున్నా ఎవరి చెవికి ఎక్కకపోవడం దురదృష్టకరం. అన్ని చోట్లా 50 మైక్రాన్ల కంటే తక్కువ కెపాసిటీ ఉన్న ప్లాస్టిక్ కవర్ల వాడకం యథేచ్ఛగా జరుగుతోంది. ముఖ్యంగా కర్రీ పాయింట్లు, హోటళ్లలో 50 కంటే తక్కువ మైక్రాన్ల కవర్లలో వేడివేడి సాంబారు, పప్పు, ఇతర వస్తువులు వేస్తుండడంతో ఆ వేడికి కవర్లలో ఉన్న ప్లాస్టిక్ ఆహార పదార్థాలలో కలుస్తుంది. ఈక్రమంలో వాటిని తినేవారు అనేక వ్యాధులకు గురవుతున్నారు. కూరగాయల మార్కెట్ల నుంచి కిరాణ దుకాణాల వరకు ఇలాంటి నిషేధిత కవర్లు వాడుతూనే ఉన్నప్పటికీ ఎవరిలో మార్పు రావడం లేదు.

తనిఖీలు చేస్తూ..

ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని అడ్డుకోవడానికి మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ప్రత్యేక తనిఖీలు చేపడుతూ 50 మైక్రాన్ల కన్న తక్కువ పరిమాణం ఉన్న కవర్లను స్వాధీనం చేసుకొని దుకాణదారులకు జరిమానా విధిస్తున్నారు. కూరగాయల మార్కెట్, గాంధీ గంజ్, వీక్లీ మార్కెట్, చికెన్, మటన్ దుకాణాల్లో ప్రత్యేకంగా తనిఖీ లు చేపడుతూ ప్లాస్టిక్ నిషేధానికి కృషి చేస్తున్నా రు. మరోమారు తక్కువ పరిణామం గల కవర్ల ను వాడితే కఠిన చర్యలు తీసుకుంటామని వ్యా పారులకు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. వీరికి కొంత సమయం కూడా కేటాయిస్తున్నారు. 50 మైక్రాన్ల గల కవర్లతో ఎలాంటి ఇబ్బంది ఉండదని అధికారులు పేర్కొంటున్నారు. గత కొంతకాలంగా ప్లాస్టిక్‌కు అడ్డుకట్ట వేసేందుకు అధికారులు కృషి చేస్తున్నారు.

> **ప్లాస్టిక్‌తో పర్యావరణానికి ముప్పు**
>
> ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ కవర్లను నిషేధించాలి. ప్లాస్టిక్‌తో మనుషులకు, పశువులకు, పర్యావరణానికి ముప్పు పొంచి ఉంది. గత కొన్ని రోజులుగా ప్రత్యేకంగా కూరగాయల మార్కెట్, మటన్, చికెన్, టిఫిన్ దుకాణాలను పరిశీలిస్తుఊ తక్కువ పరిణామం గల కవర్లను వాడే వ్యాపారులకు జరిమానా విధిస్తూ అవగాహ కల్పిస్తున్నాం. వారం రోజుల్లో మార్పు రాకుంటే చర్యలు తీసుకుంటామంటూ హెచ్చరికలు జారీ చేస్తున్నాం.
>
> – సాజిత్ అలీ, ఇన్‌చార్జి ఎంహెచ్‌వో

విత్తన కొనుగోళ్లలో అప్రమత్తంగా ఉండాలి



పాల్దా గ్రామంలో మాట్లాడుతున్న ఏడీఏ ప్రదీప్ కుమార్

నిజామాబాద్ రూరల్: విత్తనాల కొనుగోలులో రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారిణి జాదవ్ హీరా పేర్కొన్నారు. మండలంలోని పాల్దా, పాంగ్రా, ఖానాపూర్ గ్రామంలో సోమవారం ఆమె విత్తనాల దుకాణాలను తనిఖీ చేసి రిజిస్టర్లను పరిశీలించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్న వేళ రైతులకు నాణ్యమైన విత్తనాలు, సర్టిఫైడ్ అయిన కంపెనీల విత్తనాలు పంపిణీ చేయాలని విత్తన దుకాణ యజమానులకు సూచించారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుంచి రసీదును పొందాలన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. ఏడీఏ ప్రదీప్, ఏఈవో స్వాతి, లత, పీఏసీఎస్ చైర్మన్ నాగేశ్వర రావు, సీవో వంశీకృష్ణ పాల్గొన్నారు.

సిరికొండ: రైతులు నాణ్యమైన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలని ఏవో వెంకటేష్ సూచించారు. మండల కేంద్రంతో పాటు గడ్కోల్, కొండూర్, రావుట్ల, మైలారం గ్రామాల్లో సోమవారం విత్తనాల కొనుగోలులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సమావేశాలను నిర్వహించారు. సస్యరక్షక యాజమాన్యం గురించి వివరించారు. ఏఈవోలు శ్రీకాంత్, శివాని, సతీష్, నిఖిల్, కృష్ణారెడ్డి, రైతులు ఉన్నారు.





రావుట్లలో మాట్లాడుతున్న ఏవో వెంకటేష్.. ఖానాపూర్‌లో రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న ఏవో జాదవ్ హీరా

మున్సిపల్‌లో ప్రత్యేక అధికారుల తనిఖీ





కార్మికులతో మాట్లాడుతున్న అసిస్టెంట్ కమిషనర్ శంకర్.. రికార్డులను పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి

నిజామాబాద్‌నాగారం: నగర మున్సిపల్ శానిటేషన్ విభాగంలో జరుగుతున్న అవినీతి అక్రమాలకు చెక్ పెట్టడానికి కమిషనర్ మకరందు ఇటీవల ప్రత్యేక అధికారులను నియమించారు. నగరంలోని ఆరు జోన్‌లకు ప్రత్యేక అధికారులను నియమించగా సోమవారం వారు తనిఖీలు చేపట్టారు. ఉదయం 5గంటలకే ప్రత్యేక అధికారులు ఆయా జోన్‌లలో కార్మికుల హాజరును పరిశీలించారు. కార్మికులు గైర్హాజరు కావడంతోపాటు వచ్చిన వారు పొంతన లేని సమాధానాలు చెప్పడంతో అధికారులు షాక్‌కు గురయ్యారు. ఎవరు ఎప్పుడు వస్తున్నారో కూడా తెలియని పరిస్థితి ఉందని అధికారులు గుర్తించారు. కార్మికులు యూనిఫాం లేకుండా విధులకు రావడంతో అసహనం వ్యక్తం చేశారు. ఎంతమంది కార్మికులు వస్తున్నారు, ఎంతమంది రావడం లేదో అని పూర్తి వివరాలతో అధికారులు నివేదిక తయారు చేస్తున్నారు. మరో వారంపాటు పరిశీలన చేసి నివేదికను కమిషనర్‌కు వారు నివేదించనున్నారు.

పనులను నాణ్యతగా చేపట్టాలి

- మోపాల్ మండల ప్రత్యేకాధికారి సురేష్‌కుమార్
- పలు గ్రామాల్లో అమ్మ ఆదర్శ బడుల అభివృద్ధి పనులు పరిశీలన



ఘన్‌పూర్‌లో మాట్లాడుతున్న అధికారులు

మోపాల్: మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న అమ్మ ఆదర్శ పనులను సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలని మండల ప్రత్యేకాధికారి, జిల్లా పరిశ్రమలశాఖ మేనేజర్ సురేష్‌కుమార్ సూచించారు. నగరశివారులోని బోర్గాం (పి) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఆయన అమ్మ ఆదర్శ పనులను పరిశీలించారు. సురేష్‌కుమార్ మాట్లాడుతూ.. మండలంలోని 28 ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మతులకు రూ.2.15కోట్లు మంజూరయ్యారని, కొన్నిచోట్ల ఇంకా పనులు ప్రారంభం కాలేదని, అన్నిచోట్ల పనులు చేపట్టేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. పనులు దగ్గరుండి పరిశీలించుకోవాలని హెచ్‌ఎంలు, అమ్మ ఆదర్శ కమిటీ ప్రతినిధులకు సూచించారు. ఎంపీడీవో లింగం నాయక్, హెచ్‌ఎం శంకర్ పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: మండలంలోని ఘన్‌పూర్, రాజారాం నగర్ (ఏడవ బెటాలియన్), నడిపల్లిలోగల అమ్మ ఆదర్శ (ప్రభుత్వ) పాఠశాలల్లో కొనసాగుతున్న అభివృద్ధి, మరమ్మతు పనులను మండల ప్రత్యేకాధికారి యోహాన్ సోమవారం తనిఖీ చేశారు. పాఠశాలలకు అవసరమైన పనులు చేపట్టి, వృధా ఖర్చు లేకుండా నాణ్యత ప్రమాణాలతో పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ఎంపీవో శ్రీనివాస్‌గౌడ్, హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

సిరికొండ: మండల కేంద్రంతో పాటు వర్జన్‌తండా, మిరిబాయి తండాలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను డీటీడీవో మండల ప్రత్యేక అధికారి నాగోరావు సోమవారం తనిఖీ చేశారు. పనులను నాణ్యతతో త్వరగా పూర్తిచేయాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు. ఎంపీడీవో లక్ష్మీప్రసాద్ పంచాయతీరాజ్ ఏఈ హైమద్ హుస్సేన్

ధర్పల్లి: మండలంలోని రామడుగు, చల్లగారిగే, మైలారం, డీబీ తండా, ఎస్‌బీ తండా, రేకులపల్లి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పథకం కింద చేపట్టిన పనులను డీఎల్‌పీవో శ్రీనివాస్ సోమవారం పరిశీలించారు. పనులను పాఠశాలల ప్రారంభంలోపు పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఎంపీడీవో బాలకృష్ణ, పీఆర్ ఏఈ వనజ, హెచ్‌ఎంలు ఉన్నారు.





బోర్గాం(పి)లో పనులను పరిశీలిస్తున్న మండల ప్రత్యేకాధికారి.. సిరికొండ మండలంలో..



ధర్పల్లి మండలంలో..

అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి





తిర్మన్‌పల్లిలో బీరప్ప ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి.. సాంపల్లితండాలో..

నిజామాబాద్ రూరల్: రాష్ట్రంలో అన్ని వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోందని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని తిర్మన్‌పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన బీరప్ప ఆలయంలో సోమవారం స్వామివార్ల కల్యాణం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో పారదర్శకంగా పాలన కొనసాగుతుందని వివరించారు. అనంతరం కురుమ సంఘ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు.

డిచ్‌పల్లి: మండలంలోని సాంపల్లి తండాలో సోమవారం జగదాంబదేవీ, సేవాలాల్ మహారాజ్ ఆలయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రామారావ్ మహరాజ్ విగ్రహప్రతిష్ఠాపన చేశారు. వేడుకలకు రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందజేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కిసాన్‌కేత్ జిల్లా అధ్యక్షుడు ముప్పగంగారెడ్డి, టీపీసీసీ డెలిగేట్ చంద్రశేఖర్‌గౌడ్, కేశవేణు, మోహన్, కోర్వ గంగాధర్, రాజేంద్రప్రసాద్, బాగారెడ్డి, కంచెట్టి గంగాధర్, ధర్మాగౌడ్, మోహన్‌రెడ్డి, గంగారెడ్డి, జగదీష్, తండా పెద్దలు వినోద్, గోపాల్, వెంగల్‌నాయక్, సర్దార్‌నాయక్, రాహుల్ సింగ్, మోహన్‌సింగ్, రమేష్, సంతోష్, దుర్గాసింగ్, మంగ్య పాల్గొన్నారు.

తొలి ప్రధాని నెహ్రూకు ఘన నివాళి



ఖలీల్‌వాడి: నగరంలోని కాంగ్రెస్ భవన్‌లో భారత దేశ మొదటి ప్రధాని, స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూకు పార్టీ శ్రేణులు ఘన నివాళులు అర్పించారు. సోమవారం నెహ్రూ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ నేతలు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ మాట్లాడుతూ.. దేశాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్లిన నాయకుడు నెహ్రూ అని కొనియాడారు. నెహ్రూకి జిల్లాతో ఎంతో అవినాభావ సంబంధం ఉందని, శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నిర్మాణ సమయంలో నెహ్రూ నిజామాబాద్ జిల్లాకు వచ్చారని, జిల్లాలో రైతులకు సాగు నీరు రావడానికి శ్రీరామ్‌సాగర్ కారణమన్నారు. నెహ్రూ ఆశయాలను పార్టీ నాయకులు అందిపుచ్చుకొని ముందుకు వెళ్లాలని తెలిపారు. నాయకులు రత్నాకర్, అంతిరెడ్డి రాజారెడ్డి, సంతోష్, రాజ నరేందర్ గౌడ్, కైసర్, స్వామిగౌడ్, ప్రమోద్, ముష్య పటేల్, నాగరాజ్ పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	73,100	వెండి (కిలో)	91,000
22 క్యారెట్స్	67,432	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	200
	(కిలోకు)	లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	40	గాజరుగడ్డ	30	50
బెండకాయ	20	40	పచ్చిమిర్చి	50	80
బీరకాయ	50	75	దోసకాయ	15	30
దొండకాయ	20	40	ఆలుగడ్డ	25	40
బీర్నిసుకాయ	120	150	గోబిగడ్డ	20	40
కాకరకాయ	40	60	గోబిపువ్వు	20	40
వంకాయ	10	20	బీట్‌రూట్	20	40
పాలకూర	20	40	కరివేపాకు	40	70
మెంతికూర	50	80	చామగడ్డ	40	70
కొత్తిమీర	100	130	గోరుచిక్కుడు	40	70
పుదీనా	60	80	చిక్కుడుకాయ	50	80
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-2	ఫ్యూరియస్ మ్యాడ్ మాక్స్ (తెలుగు)- 10.45, 1.45,7.40,10.40
	ఫ్యూరియస్ మ్యాడ్ మాక్స్-(ఇంగ్లీష్)-4.45
స్క్రీన్-3	రాజు యాదవ్(తెలుగు)- 1.45, 4.40, 10.30, ఆ ఒక్కటీ అడక్కు (తెలుగు) - 7.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఫ్యూరియస్ మ్యాడ్ మాక్స్ (తెలుగు)- 1.15, ఫ్యూరియస్ మ్యాడ్ మాక్స్ (ఇంగ్లిష్) - 4.30, 7.45, 11.00
స్క్రీన్-2	శ్రీకాంత్ (హిందీ) - 1.15, రాజు యాదవ్(తెలుగు) - 4.15, ఫ్యూరియస్ మ్యాడ్ మాక్స్ (తెలుగు) - 6.55
స్క్రీన్-3	డర్టీ ఫ్లవర్ (తెలుగు) - 1.25, ఆ ఒక్కటీ అడక్కు (తెలుగు) - 4.05, శ్రీకాంత్ (హిందీ) - 7.00, సీడీ (క్రిమినల్ ఆర్ డెవిల్ (తెలుగు) - 10.00
స్క్రీన్-4	బిగ్ బ్రదర్ (తెలుగు) - 11.25, సిల్క్ సారీ (తెలుగు) - 2.00, రాజు యాదవ్ (తెలుగు) - 7.50, 10.30
దేవి	రాజు యాదవ్
నటరాజ్	ఫ్యూరియస్ మ్యాడ్ మాక్స్ (తెలుగు)
విజయ్	లవ్‌మీ(తెలుగు)

పీఎఫ్ అధికారులపై చర్యలు తీసుకోవాలి



నగరంలోని పీఎఫ్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న కార్మికులు

ఖలీల్‌వాడి: కార్మికులకు రావాల్సిన పీఎఫ్, ఇన్సూరెన్స్ డబ్బుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని బీఎల్‌టీయూ (బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్) రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం ఆయన కార్మికులతో కలిసి నగరంలోని పీఎఫ్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. అనంతరం వెంకట్ మాట్లాడుతూ.. జిల్లాలోని మున్సిపల్, బీడీ, ఇతర పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు, రిటైర్మెంట్ అయినవారికి, మృతి చెందిన వారికి రావాల్సిన పీఎఫ్, ఇన్సూరెన్స్ డబ్బులు వారి ఖాతాలకు జమచేయడంలో అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. సంవత్సరాల తరబడి కార్మికులను తమ చుట్టూ తిప్పుతూ, వేధింపులకు గురిచేస్తున్నారన్నారు. పర్సంటేజ్ ఇస్తే పనులు చేయిస్తున్నారని ఆరోపించారు. వారం రోజుల్లో పీఎఫ్, ఇన్సూరెన్స్ డబ్బులు కార్మికుల ఖాతాల్లో జమచేకపోతే పీఎఫ్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఎల్లారెడ్డి, ఆర్మూర్ మున్సిపల్ కార్మికుల ఖాతాల్లో పీఎఫ్, ఇన్సూరెన్స్ డబ్బులు వెంటనే జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు మేకల రాజేందర్, సబ్బని లత, నవీన్, ఎల్లయ్య, సహదేవ్, మల్లేష్, రాజేశ్వర్ పాల్గొన్నారు.

సంక్షిప్తం

బాధిత కుటుంబాలకు పరామర్శ

మోపాల్/నిజామాబాద్ రూరల్: మోపాల్, నిజామాబాద్ రూరల్ మండలాల్లోని పలు బాధిత కుటుంబాలను సోమవారం రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పరామర్శించారు. అండగా ఉంటామని భరోసానిచ్చారు. బాడ్సి శేఖర్ గౌడ్, ముప్ప గంగారెడ్డి, సాయిరెడ్డి, గోర్కంటి లింగన్న, రాజేంద్ర ప్రసాద్, గంగాప్రసాద్, ప్రతాప్ సింగ్, ఎల్లయ్య ఉన్నారు.

పాఠశాల సందర్శన



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని గంగస్థాన్‌లో గల లిటిల్ ఛాంప్స్ స్కూల్‌ను సోమవారం సీతి ఘంటానంద స్వామీజీ సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు పాఠాలతోపాటు శ్లోకాలు, వేదాలు నేర్పిస్తే వారి జీవితం ఉజ్వలదిశలో పయనిస్తుందన్నారు. మాధురి సముద్రాల, తదితరులు ఉన్నారు.

మండలానికి చేరిన పాఠ్యపుస్తకాలు



మోపాల్: రానున్న విద్యాసంవత్సరానికిగాను మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక, హైస్కూళ్లకు సంబంధించి పాఠ్య పుస్తకాలు సోమవారం మండలానికి చేరాయి. పుస్తకాలను నగరశివారులోని బోర్గాం(పి) జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో భద్రపర్చారు. పుస్తకాలను సోమవారం హెచ్‌ఎం శంకర్, అధికారులు పరిశీలించారు.

జీలుగ విత్తనాల పంపిణీ

జక్రాన్‌పల్లి: మండలంలోని అర్గుల్ ప్రాథమిక సహకార సంఘంలో సోమవారం జీలుగ విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. ఏవో దేవిక రైతులకు పర్మిట్లు రాసి ఇచ్చారు. సొసైటీ సిబ్బంది రైతులకు విత్తనాలను అందజేశారు. జక్రాన్‌పల్లి రైతు సేవా కేంద్రంలో విత్తనాలను అందజేశారు. సొసైటీ చైర్మన్ గంగారెడ్డి, వైస్ చైర్మన్ నడ్పి రాజన్న, కార్యదర్శి తిరుపతిరెడ్డి, సాగర్, ఏఈవో వెంకటేష్, మాజీ సర్పంచ్ కాటిపల్లి నర్సారెడ్డి పాల్గొన్నారు.

రమాబాయికి ఘన నివాళి



నిజామాబాద్‌నాగారం: నగరంలో సోమవారం పోచమ్మగల్లి ఎస్సీ మాల సంఘం ఆధ్వర్యంలో మాతా రమాబాయికి ఘన నివాళులు అర్పించారు. రమాబాయి వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు, వేసి నివాళుర్పించారు. సంఘ ప్రతినిధులు పులి జైపాల్, నీలగిరి సాయికిరణ్, తర్ల రాజేంద్రప్రసాద్, రాకేష్, నాంది సుశీల్ కుమార్ పాల్గొన్నారు.